## హనుమకొండ డిపోలో గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్



ఫెస్టివల్ ఛాలెంజ్‌ను ప్రారంభిస్తున్న డీఎం ధరమ్‌సింగ్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15 : 100 రోజుల ఆర్టీసీ పండుగ సందర్భంగా హనుమకొండ డిపోలో గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ పతాకాన్ని ఆదివారం ఆర్టీసీ హనుమకొండ డిపో మేనేజర్ బీ ధరమ్ సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగల సందర్భంగా ప్రతి ప్రయాణికుడిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతూ, సంస్థను లాభాల బాట పాటించాలన్నారు. ఈ వందరోజుల గొప్ప అవకాశాన్ని వినియోగించుకొని సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇటీవల శుభపరిణామాలను తెలియజేస్తూ సంస్థను ఉన్నత స్థానంలో నిలిపేలా ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. 'అభీ నహీ తో కభీ నహీ! బస్ బరో! అన్నారు. 100 రోజుల గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ నజీయా సుల్తానా, ఎంఎఫ్ వీ చంద్రశేఖర్, ఎస్టీఐ ఎం రాజేశ్వరి, ఏడీసీలు మెకానిక్‌లు, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

### అబ్దుల్ కలాం జాతీయ అవార్డుల ప్రదానోత్సవం లేబర్‌కోర్టు జడ్జి సత్యేంద్ర

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15 : అన్ని వృత్తుల్లోకెల్లా అత్యంత పవిత్రమైంది ఉపాధ్యాయ వృత్తి అని, ఈ వృత్తిలో ఉన్న గౌరవం, విలువ ఎనలేనిది అని జిల్లా లేబర్ కోర్టు జడ్జి వై సత్యేంద్ర అన్నారు. వెనిశెట్టి జగదీశ్వరయ్య స్మారక మెమోరియల్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా నయీంనగర్‌లోని అరోమా కన్వెన్షన్‌లో అబ్దుల్ కలామ్ టీచింగ్ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం సంస్థ ఫౌండర్, వెనిశెట్టి జగదీశ్వరయ్య స్మారక సేవా సంస్థ అధ్యక్షుడు వెనిశెట్టి రవికుమార్(రాష్ట్రపతి అవార్డు గ్రహీత) అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సత్యేంద్ర మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులని గుర్తించి 3 సంవత్సరాలుగా ఘనంగా సన్మానించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సూపరిండెంటెండ్ జడ్జి పీవీ అంజనీకుమారి, ఎన్జీవో సంఘం నాయకురాలు జీ అనురాధ, డీవీ రమణ, రచయిత్రి సత వీణ, వాసవీక్లబ్ మెంబర్ వెనిశెట్టి రఘు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొడిపాక రమేశ్ పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన వారికి అబ్దుల్ కలామ్ జాతీయ అవార్డులు అందజేశారు. అవార్డ్ గ్రహీతకు తలపాగతో పాటు జ్ఞాపికతో ప్రశంసా పత్రం అందజేశారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడే నాయకులనే ఎన్నుకుందాం



సైకిల్ ర్యాలీలో జిల్లా ఎలక్షన్ నోడల్ అధికారి హరి ప్రసాద్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 10 : ప్రతి ఓటరు తమ ఓటును సద్వినియోగ పర్చుకొని ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజాస్వామ్య విలువలను కాపాడే నాయకులను గుర్తించి ఎన్నుకోవాలని జిల్లా ఎలక్షన్ నోడల్ అధికారి హరిప్రసాద్ సూచించారు. వరంగల్ సైకిల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జంగా గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ఓటరు నమోదు కార్యక్రమంపై ఓటింగ్ శాతం పెంచి ఓటును సద్వినియోగ పర్చుడమనే అంశాలపై అవగాహన కలగజేసి ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించి పబ్లిక్ గార్డెన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ మీదుగా కాళోజీ జంక్షన్ వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సెక్రటరీ పీ అనంత్, వేణు, సత్యనారాయణ, రాములు, సురేందర్, నర్సయ్య, శేఖర్‌గౌడ్, శంకర్, రాజమౌళి, రాజు, ప్రకాశ్ శ్రీనివాసరెడ్డి, వాకర్స్ మహిళల వాకర్స్ , యోగా సభ్యులు, పబ్లిక్ గార్డెన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా మేర జేఏసీ అధ్యక్షుడిగా కీర్తి జయంత్



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

న్యూశాయంపేట, అక్టోబర్ 15 : హనుమకొండ జిల్లా మేర జేఏసీ కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. ఈ మేరకు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునిగాల రాము, వ్యవస్థాపక అధ్యక్షుడు సంగ వెంకటరాజం, రాష్ట్ర కో కన్వీనర్ దీకొండ ప్రకాశ్, కీర్తి జయంత్ ఆధ్వర్యంలో ఆదివారం హంటర్‌రోడ్‌లోని వేదం కన్వెన్షన్‌లో మేరకులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జేఏసీ అధ్యక్షుడిగా కీర్తి జయంత్, ప్రధాన కార్యదర్శిగా రాయబారపు కుసుమరాణి, ఉపాధ్యక్షులుగా గూడూరు శార్వాణి, గూడూరు రాంబాబు, మాడిశెట్టి సుమన్, గట్ల వేణుగోపాల్, జాయింట్ సెక్రటరీగా నోముల ఈశ్వర్, కార్యదర్శిగా కీర్తిగా శంకర్‌ను నియమిస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేర కులస్తుల హక్కుల కోసం నిరంతరం కృషిచేస్తామన్నారు. ఆర్థికంగా అన్ని రకాలుగా వెనుకబడి, కులవృత్తిపైనే ఆధారపడిన మేర కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని, వరంగల్, హనుమకొండ జిల్లాలోని మేర కులస్తులకు శిక్షణ కార్యక్రమాలు, టెక్స్‌టైల్ పార్క్‌లో ఉపాధి అవకాశాలు కల్పించాలని, కులసంఘ భవనాలు ఏర్పాటుచేయాలని, ఉమ్మడి జిల్లాలో బీసీబంధు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కులస్తుడికి లక్ష రూపాయలు అందించాలని, డబుల్‌బెడ్‌రూమ్‌లు, గృహలక్ష్మి దరఖాస్తుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్
- మేనిఫెస్టో విడుదల చేయడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు



వరంగల్ : బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ప్రకటనతో బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు

కాజీపేట, అక్టోబర్ 15 : రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రజలకు ఆమోదకరంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలను సీఎం కేసీఆర్ విడుదల చేయడంతో ప్రజల ఆశీస్సులతో మరోసారి భారీ మెజార్టీతో బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడంతో ఆదివారం కాజీపేట చౌరస్తాలో బీఆర్‌ఎస్ శ్రేణులు స్వీట్లు పంపిణీ చేసి, సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై చౌరస్తా ప్రాంతంలో తిరుగుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని విడుదల చేసిన మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రంలోని ప్రజల కష్టాలను కళ్లార చూసిన కేసీఆర్ ప్రజలకు ఏమి అవసరం పడుతాయో ముందు చూపున్న నాయకుడిగా మేనిఫెస్టోను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎలాంటి హామీలు లేకుండా రైతులకు రైతుబంధును అందించాడని, రాబోయే రోజుల్లో రైతులకు రెండు పంటల పెట్టుబడికి రూ. 16 వేలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామడం, నిత్యం పెరుగుతున్న వంట గ్యాస్ ను రూ. 400 అందిస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అన్నా అంటే నేనున్నా అంటూ ఆపద సమయంలో అండగా నిలిచే బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను ప్రజలు ఐదోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, ఎలకంటి రాములు, బీఆర్‌ఎస్ నాయకులు సుంచు కృష్ణ, సుంచు అశోక్, బీ యాదగిరి, టీ సారంగపాణి, బీ రంజీత్, మర్యాల కృష్ణ, సయ్యద్ సర్వర్, ఫార్హన్, వినయ్, శంకర్, రాంచందర్, డీ నరేశ్, శ్రీకాంత్, బీ కుమార్, సునంద్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై శ్రేణుల సంబురాలు

వరంగల్,అక్టోబర్ 15 : జనం మెచ్చే మేనిఫెస్టోను బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించడంపై బీఆర్‌ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఎంజీఎం కూడలిలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్లలో నృత్యాలు చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. రాబోయే శాసన సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలిచి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమంటూ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతిపక్షాలకు మైండ్‌బ్లాక్ అయ్యేలా బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ఉందని టీఆర్‌ఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. జనం నాడి తెలిసిన జననేత కేసీఆర్ అంటూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ మహ్మద్ షఫీ, బీఆర్‌ఎస్ నాయకులు మాలకుమ్మరి పరశురాములు, కే సదాంత్, ఆర్ జగన్, కమల్, రమేశ్, రఘురాజ్, రాం బాబు, దీప్తి, జ్యోతి, నాగరాజు, చందు, వాసు, రెహమాన్, ముజీబ్, అక్బర్, రఫిక్, రాజు, శంకర్, భీంరా జ్, శశిధర్, క్రాంతి, కుమారస్వామి పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

హనుమకొండ చౌరస్తా: బీఆర్‌ఎస్ మేనిఫెస్టో 2023లో సబ్బండ వర్గాలకు మేనిఫెస్టోలో వివరాలు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్‌లో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రకటించిన బీఆర్‌ఎస్ మేనిఫెస్టో అని, రైతులకు, దివ్యాంగులకు, మహిళలకు, సబ్బండ వర్గాలకు అండగా నిలబడ్డ ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మనోహర్, ప్రవీణ్, కుమార్‌రెడ్డి, శ్రవణ్, సాయి, అజయ్, రవీందర్, రాజు, వెంకట్ పాల్గొన్నారు.



కాజీపేటలో..



హనుమకొండ చౌరస్తా : 5వ డివిజన్ హనుమాన్‌నగర్‌లో..

## వినయ్‌భాస్కర్‌ను మెజార్టీతో గెలిపించుకుందాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింగరావు

కాజీపేట, అక్టోబర్ 15 : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేసే వరంగల్ పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు. కాజీపేట పట్టణం 47వ డివిజన్ పరిధిలోని డీజిల్ కాలనీ చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకుడు పసునూరి మనోహర్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన డోర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఇంటింటికి డోర్ పోస్టర్లను అంటిస్తూ, చీఫ్ విప్ చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి గడప గడపకు అందించారన్నారు. నియోజకవర్గంలో ఎవ్వరికీ ఆపద వచ్చి అన్నా అంటే నేనున్నా అంటూ తోడుగా ఉండే వినయన్న భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ సారి తెలంగాణ ప్రభుత్వంతో దాస్యం వినయ్‌భాస్కర్ మంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శిరుమల్ల దశరథం, మర్యాల కృష్ణ, దువ్వ నరేశ్, కాంపెల్లి లక్ష్మణ్, పప్పుల గోవర్ధన్, ఓగ్గుల భద్రయ్య, కొండేటి సునంద్, మంద రాజ్‌కుమార్, దయాకర్, సమ్మయ్య, శ్రీకాంత్, సాధిక్, తిరుపతి పాల్గొన్నారు.

## 'మార్క్స్-అంబేద్కర్ మనమార్గదర్శులు' పుస్తకావిష్కరణ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15 : లాల్-నీల్ మైత్రీ వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో 'మార్క్స్-అంబేద్కర్ మనమార్గదర్శులు' పుస్తకాన్ని విద్యావేత్త గంటా రాంరెడ్డి ఆవిష్కరించారు. ప్రధానవక్తగా విచ్చేసిన నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అబ్దుల్‌నూర్ బాషా మాట్లాడుతూ కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు కలిసి పని చేయాల్సినవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో లాల్-నీల్ మైత్రివేదిక రాష్ట్ర నాయకుడు భిక్షమయ్య, లాల్-నీల్ రాష్ట్ర నాయకుడు రేఖా చంద్రశేఖర్‌రావు, సీపీఎం నాయకులు చక్రపాణి, రాజమౌళి, భారత్ బచావో హనుమకొండ జిల్లా చైర్మన్ రాజబ్రహ్మం, వరంగల్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం వెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లోని అంతర్లీనమైన కళలను ప్రోత్సహించాలి

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్**

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15 : చిన్నారులలో అంతర్లీనమై ఉన్న కళలను ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యతని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ అన్నారు. ఆదివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్లో సాగంటీస్ ఆర్ట్సు‌అకాడమీ నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ క్రైం ఏసీపీ కుజ విజయకుమార్ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అకాడమి డైరెక్టర్స్ సాగంటి మంజులతో పాటు ముఖ్య సలహాదారులు, నిమ్మల శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ రామారావు, నలుబోల సతీశ్, వీరగంటి రవీందర్, సతీశ్, హేమ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అజీజ్‌ఖాన్